ప్రశ్నించడం కోసం...?

RNI NO. TELTEL/2023/90455

# మన ప్రజాప్రతినిధి

తెలుగు దిన పత్రిక

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి : 3 సంచిక :194 శనివారం మే 9 2026, పేజీలు - 4 వేల : 2/-

epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM: TELANGANA / ANDHRAPRADESH

## జనాభా గణనలో పాల్గొనడం ప్రతి ఒక్కరి బాధ్యత




**-గణనతోనే అభివృద్ధి ప్రణాళికను సాధ్యం**

**-పౌరుల ఉజ్వల భవిష్యత్తుకు గణన అవసరం**

**-తాసిల్దార్ శివ ప్రసాద్**

మన ప్రజాప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట మే 8:చేగుంట మండలంలోని చందాయి పేట గ్రామంలో సెన్సెస్ 2027 మొదటి దశలో భాగంగా మే 11 నుంచి ప్రారంభమయ్యే ఇండ్ల గణన గురించి చేగుంట తాసిల్దార్ శివప్రసాద్ గ్రామస్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మండలంలోని ప్రజలందరూ జనాభా గణన లో పాల్గొనలని, దీని ద్వారా ప్రజల ఉజ్వల భవిష్యత్తుకు పునాది అవుతుందని,ప్రతి ఒక్కరు బాధ్యతగా వహించి గ్రామస్తులు అందరు సెల్ఫ్ ఎనిమరేషన్ చేసుకోవాలని . ఇండ్ల గణనకు ప్రభుత్వ పథకాలకు ఎటువంటి సంబంధం లేదని,ఏనిమరేటర్స్ కు ఖచ్చితమైన సమాచారం ఇచ్చి సహకరించాలని, ఆధార్ కార్డు నెంబర్ , ఓటిపి కానీ చెప్పవలసిన అవసరం లేదని, ఇంటి నంబరు, ఇంటికి సంబంధించిన విషయాలు మాత్రమే చెప్పాలి అని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ ఓ భూమేష్ , సర్పంచ్ తాలూకా మహేశ్వరీ సాయి బాబా, ఉప సర్పంచ్ పబ్బ నగేష్, ఫీల్డ్ ట్రైనర్ చల్లా లక్ష్మణ్,కార్యదర్శి కృష్ణ, ఫీల్డ్ అసిస్టెంట్ బుడ్డ ప్రదీప్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మొజామిల్, వార్డ్ మెంబెర్ డప్పు ఉమా రాణి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు



## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే పల్లా

మనప్రజాప్రతినిధి దినపత్రిక, జనగామ నియోజకవర్గం:జనగామ నియోజక వర్గం.నర్మెట్ట లో కేఎస్ ఆర్ గార్డెన్స్ లో శుక్రవారం జరిగిన చేర్యాల మండలం పెద్ద రాజు పేట గ్రామ సర్పంచ్ గార్నెపల్లి పద్మ, కుమారుడు రాము వివాహానికి ముఖ్య అతిధిగా జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి,హాజరైయ్యారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఎమ్మెల్యే ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.



## పేదల కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం

మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,మద్దూరు, జనగామ నియోజకవర్గం:కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ గౌడ్.జనగామ నియోజకవర్గం మద్దూరు మండల కేంద్రములో మద్దూరు, సలాకపూర్ గ్రామాల నిరుపేదలకు(1,35,000)లక్ష ముప్పై ఐదు వేల రూపాయలు విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు మద్దూరు మండల కేంద్రములో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,కార్యకర్తల సమక్షంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ గౌడ్ అందజేశారు.ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ సీఎంఆర్ఎఫ్,చెక్కులు మంజూరు చేయించిన నాగపురి కిరణ్ కుమార్ గౌడ్ కి,ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి కి అలాగే ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మద్దూరు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు షౌకత్ భాయ్,కొమురవెల్లి దేవస్థానం మాజీ డైరెక్టర్ కామిడి రమణారెడ్డి,సీనియర్ కాంగ్రెస్ నాయకులు బంగ్లా సుధాకర్ రెడ్డి,బూర్గు రాజు,బోయిని రాంబాబు, లక్కపల్లి సత్యనారాయణ, యూత్ కాంగ్రెస్ నీరటి కిషోర్,ఎండీ. మౌలానా నీరటి కిరణ్,దామెరకుంట శ్రీకాంత్,నీల నవీన్, చింటు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, పాల్గొన్నారు.



## పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో 'ప్రజాపాలన' వైద్య శిబిరం




మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట, మే 08: తెలంగాణ ప్రభుత్వ "ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యక్రమంలో భాగంగా చేగుంట మండల కేంద్రంలోని ప్రాథమిక పశువైద్య కేంద్రంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం "సమగ్ర పశుసంవర్ధక చికిత్స, అవగాహన శిబిరం నిర్వహించారు ఈ వేడుకలో చేగుంట గ్రామ ఉపసర్పంచ్ మొహమ్మద్ రఫీ ముఖ్య అతిథిగా పాల్గొని పశువులకు అవసరమైన మందులు పంపిణీ చేయడం తో పాటు ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన దూడల ప్రదర్శనను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో లైవ్ స్టాక్ అసిస్టెంట్ ఏ. రాజు, గోపాలమిత్రలు ప్రశాంత్, రాజమణి, రైతులు రఘుపతి, నాగరాజు, మల్లేశం, రాములు, నర్సింలు, అబ్బు, రైతులు పాల్గొన్నారు.

## చంద్రంపేటలో ఘనంగా ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశం

### ముఖ్య అతిథిగా హాజరైన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సూర దేవరాజు



మనప్రజాప్రతినిధి//రాజన్నసిరిసిల్ల, మే 08:సిరిసిల్ల పట్టణ పరిధిలోని చంద్రంపేట వార్డులో శుక్రవారం ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సూర దేవరాజు, సూర నిర్మల దంపతులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గృహ ప్రవేశం చేసుకున్న లబ్ధిదారులకు వారు నూతన వస్త్రాలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా సూర దేవరాజు మాట్లాడుతూ, దేశంలో మరెక్కడా లేని విధంగా తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని కొనియాడారు. అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి సొంత ఇంటి కల నెరవేర్చడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోంది.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించాం.పేదలకు రూ. 500లకే గ్యాస్ సిలిండర్ అందిస్తున్నాం. గృహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తూ పేదలపై ఆర్థిక భారం తగ్గిస్తున్నామన్నారునిరాశ్రయులుగా ఉన్న తమకు ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా సొంత ఇల్లు ఏర్పడటం పట్ల లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. ఈ అవకాశాన్ని కల్పించిన రాష్ట్ర ప్రభుత్వానికి, స్థానిక నాయకత్వానికి వారు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నూనె శ్రీనివాసు, కత్తెరపాకి ఎల్లయ్య, గుడిసెట్టి బాలరాజు, నూనె త్రివేణి, సదుల గంగాధర్ తదితరులు పాల్గొన్నారు



# గ్రామ స్వరాజ్య సంస్థ ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధి క్యాలెండర్ ఘనంగా ఆవిష్కరణ

సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల గ్రామం చౌకన్ పల్లి లో.గ్రామ స్వరాజ్య సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళల స్వయం ఉపాధి కుట్టు శిక్షణ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. మండల కోఆర్డినేటర్ మహానంద ఆలూరే పర్యవేక్షణలో 30 మంది మహిళలకు నవనీత పాటిల్ నెల రోజుల పాటు శిక్షణ అందించారు. అలాగే ప్రజా ప్రతినిధుల క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం కూడా నిర్వహించారు.







మనప్రజాప్రతినిధి//కంగ్టి:శిక్షణ పూర్తి సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సంతోష్ దేశ్ముఖ్, ఉప సర్పంచ్ కవిత విజయ్, మండల కోఆర్డినేటర్ మహానంద ఆలూరే, గ్రామ పెద్దలు, యువత పాల్గొని శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికెట్లు అందజేశారు. అనంతరం అర్హులైన మహిళలకు 50 శాతం సబ్సిడీపై కుట్టు మిషన్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడిన వారు మహిళలు స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా ఎదగడానికి ఇటువంటి శిక్షణ కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు.

# చట్టం చేతులు కట్టేసినట్లేనా?




మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,జనగామ నియోజకవర్గం:జనగామ నియోజకవర్గం. కరీంనగర్‌లో ఎమ్మెల్యే గంగుల కమలాకర్ క్యాంప్ ఆఫీ స్‌పై దాడి చేసి విధ్వంసం సృష్టించిన ఘటనతో పాటు,హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై హత్యాయ త్నానికి పాల్పడిన ఘటనలపై బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీల బృందం శుక్రవారం హైదరాబాద్‌లో డీజీపీ సీవీ ఆనంద్ కు ఫిర్యాదు చేసింది.ఈ కార్యక్రమంలో జన గామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా దిగజారి పోయాయని ఆందోళన వ్యక్తం చేశారు.ఒకప్పుడు బీహార్,ఉత్తరప్రదేశ్‌లలో ఉన్నట్టే పరిస్థితులు, గత రెండున్నరేళ్లలో తెలంగాణలోనూ కనిపిస్తున్నాయని వ్యాఖ్యానించారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చాక అభివృద్ధి అంటే హత్యలు, దాడులు, మానభంగాలు,తనకు నచ్చని రాజకీయ నాయకుల ఇళ్లు,కార్యాలయాలపై దాడులు,కేసులే కనిపిస్తున్నాయని విమర్శించారు.నేషనల్ క్రైమ్ బ్యూరో నివేదికలను పరిశీలిస్తే గత పాలనతో పోలిస్తే ఈ రెండున్నరేళ్లలో కేసులు, హత్యలు, దాడులు,దోపిడీలు అన్నింటిలోనూ పెరుగుదల స్పష్టం గా కనిపిస్తోందన్నారు.కరీంనగర్ జిల్లా హెడ్‌క్వార్టర్స్‌లో గత వారం రోజులు గా శాంతి భద్రతల పరిస్థితి ఎలా ఉందో డీజీపీకి సమ గ్రంగా వివరించామని తెలిపారు.ఒకవైపు పోలీసుల చేతగానితనం,మరోవైపు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అణగారి నకంగా ప్రవర్తించడం పరిస్థితిని మరింత తీవ్రం చేస్తోంది.బండి సంజయ్ రెచ్చగొట్టడం వల్లే ఆయన కార్యక ర్తలు గంగుల కమలాకర్ కార్యాలయం,పాడి కౌశిక్ రెడ్డి,కార్యాలయాలపై దాడులు చేశారని ఆరోపించారు.కౌశిక్ రెడ్డిని చంపాలనే ఉద్దేశంతో పెట్రోల్, బాంబులు,మ్యాచ్‌బాక్స్‌లతో వచ్చి ప్రయత్నం చేశారు.సీపీ ఆఫీస్, బండి సంజయ్ ఇంటికి సమీపంలోని జ్యువెలర్ షాప్‌లో పట్టపగలు దొంగతనం జరిగినా ఇప్ప టివరకు ఒక్కరినీ పట్టుకోలేదని విమర్శించారు.అలుగునూర్‌లో అడ్వకేట్‌పై ఆయుధాలతో దాడి జరిగినా కేసు నమోదు చేయలేదు.చివరకు బాధి తుడు హైకోర్టును ఆశ్రయించాల్సి వచ్చింది.కరీంనగర్ జిల్లాలో అసలు ఏమి జరుగుతోందని ఈ సందర్భంగా పల్లా ప్రశ్నించారు.పోలీసులు ఎందుకు అరెస్టులు చేయడం లేదని నిల దీశారు.బండి సంజయ్ కేటీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశా రని, ఆ భాషను తాను పునరుక్తి చేయదలుచుకోలేదు.బండి సంజయ్ మాటలు వెనక్కి తీసుకుంటేనే తమ మాటలు వెనక్కి తీసుకుంటామని స్పష్టం చేశారు.మతం పేరుతో రెచ్చగొట్టడం తప్ప బండి సంజయ్ వల్ల ప్రజలకు లాభం లేదని, మంత్రి హోదాతో ఒక్క రూపాయి కూడా తీసుకురాలేదని విమర్శించారు.తమ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డికి వెంటనే భద్రత పెంచా లని,బండి సంజయ్‌పై కేసు నమోదు చేయాలని,తమ కార్యాలయాలపై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అలాగే క్రిశాంక్‌పై అనవసర కేసులు పెట్టి వేధిస్తు న్నారని ఆరోపించారు. పోలీస్,కాంగ్రెస్,బీజేపీ కలిసి కుమ్మక్కవుతున్నా యి. ప్రజలు అన్నీ గమనిస్తున్నారు.బండి సంజయ్‌ను ప్రజలు మూడుసార్లు ఎమ్మెల్యేగా పోటీ చేస్తే ఓడించారని గుర్తుచేశారు.ఇలాంటి చర్యలు కొనసాగితే ప్రజలు గెలిపించరని పల్లా హెచ్చరించారు.తమపై అన్యాయ కేసులు పెడితే చట్టపరంగా ఎదుర్కొంటామని తెలిపారు.దాడులకు ప్రతిదాడులు చేసే సత్తా ఉన్నా, తెలం గాణ సాధించిన కేసీఆర్ ఆదేశాలు,మార్గదర్శకాల్లోనే తాము నడుస్తున్నామని స్పష్టం చేశారు.ఇలాంటి ఘటనలు మళ్లీ జరిగితే తప్పకుండా చర్యలు తీసుకోవాలి.అనంతరం తమ నాయకులందరికీ భద్రత కల్పించాలని డీజీపీని కోరినట్లు తెలిపారు.

## ఈనెల 10వ తేదీన హైదరాబాదులో జరిగే నిరసన ప్రదర్శనను జయప్రదం చేయండి



హైదరాబాద్ (మన ప్రజాప్రతినిధి దినపత్రిక)ఈనెల 10వ తేదీన హైదరాబాదు నగరానికి విచ్చేయుచున్న భారత ప్రధాని నరేంద్ర మోడీ పర్యటనకు వ్యతిరేకంగా బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో జరిగే నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు తాటిపాముల వెంకట్రాములు ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు బీసీ శ్రేణులకు విజ్ఞప్తి చేశారు శుక్రవారం నాడు వారు హైదరాబాదులోని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర కార్యాలయం నుంచి విడుదల చేసిన పత్రికా ప్రకటన లో... జనగణనలో కులగణన చేపట్టకుండా బీసీలను మరొకసారి మోసం చేస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వ బీసీ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కులగణన చేపడతామని ప్రకటించిన తర్వాతే తెలంగాణాలో అడుగు పెట్టాలని కుల గణన చేపడుతామని గతంలో హామీ ఇచ్చి ఇప్పుడు మాట తప్పిన నరేంద్ర మోడీ సభకు బీసీలు ఎవరూ వెళ్ళవద్దని హైదరాబాదు అసెంబ్లీ ఎదుట గల అమరవీరుల స్థూపం వద్ద అఖిలపక్ష బీసీ సంఘాల ఆధ్వర్యంలో జరిగే నిరసన కార్యక్రమాలు జయప్రదం చేయడం ద్వారా బీసీలు తమ గళాన్ని విప్పాలని ఎందుకు బీసీల పట్ల ఇంత కఠిన వైఖరి అవలంబిస్తున్నారో బిజెపి నేతలు బహిరంగ ప్రకటన చేయాలని తెలంగాణలో 42 శాతం స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ కల్పిస్తామని ఇక్కడి రాష్ట్ర ప్రభుత్వం తీర్మానం చేసే కేంద్రానికి పంపి సంవత్సరం అవుతున్నా ఎందుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఆ బిల్లును తొక్కి పట్టిందో తెలంగాణ ప్రజలకు వివరించాలని వారు విజ్ఞప్తి చేశారు బిజెపి పార్టీ బీసీ వ్యతిరేక పార్టీ అనే విషయాన్ని బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ సోదరులు అర్థం చేసుకోవాలని అది అగ్రవర్ణాల పార్టీ అని ఈ విషయం అనేక సందర్భాల్లో రుజువయిందని ప్రస్తుతం తమిళనాడులోని సినీనటుడు విజయ్ స్థాపించిన టీవీకే పార్టీని అధికారంలో రాకుండా ఉండేందుకు అనేక వక్రమార్గాలు అనుసరిస్తున్నారని ప్రజల తీర్పును అపహాస్యం పాలు చేస్తున్నారని వారు దుయ్యబట్టారు అమరవీరుల స్థూపం వద్ద జరిగే నిరసన కార్యక్రమానికి శాసనమండలి సభ్యులు నెల్లికంటి సత్యం యాదవ్ తో పాటు అనేకమంది బీసీ ప్రజా ప్రతినిధులు పాల్గొననున్నారని సకాలానికి హాజరై నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు వారి వెంట బీసీ హక్కుల సాధన సమితి సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు దంతాల రాంబాబు ఉన్నారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మహదేవుని శ్రీనివాస్



మన ప్రజా ప్రతినిధి దినపత్రిక, కొమరవెల్లి, జనగామ నియోజక వర్గం: జనగామ నియోజక వర్గం. చేర్యాలలో జరిగిన కొమురవెల్లి వాస్తవ్యులు సార్ల స్వామి బాలమణి, కుమారుడు వినయ్, లావణ్య వివాహ వేడుకకు కొమురవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహాదేవని శ్రీనివాస్ హాజరై వధూవరులను ఆశీర్వదించి వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో పరస్పర ప్రేమాభిమానాలతో నిండి పోవాలని, వివాహం అనేది జీవితంలో అత్యంత పవిత్ర బంధం అని వధూవరులు పరస్పర అర్థం, నమ్మకం,ప్రేమతో జీవితాన్ని ఆనందమయం చేసు కోవాలని అన్నారు.ఈ కార్యక్ర మంలో బొచ్చు ఎల్లయ్య యాదవ్,సార్ల లింగం ముదిరాజ్, ఏర్పుల రాజు,ఎలిశెట్టి కిరణ్,గుండా మహేష్, సార్ల కోల్బాయ్ కనకయ్య,చింతల రమేష్ తదితరులు పాల్గొన్నారు.






## బస్సు ప్రయాణికులను లక్ష్యంగా చేసుకున్న వ్యవస్థీకృత ముఠా అరెస్ట్






మన ప్రజాప్రతినిధి దినపత్రిక,చేర్యాల,జనగామ నియోజకవర్గం:జనగామ నియోజకవర్గం.ప్రజా బస్సుల్లో నేరాలకు పాల్పడుతున్న, మహిళలు కూడా నిందితులుగా ఉన్న ఒక ముఠాను సమగ్ర దర్యాప్తు అనంతరం అరెస్టు చేశారు. ఈ నేరస్థులు ప్రయాణ సమయంలో ప్రయాణికులను లక్ష్యంగా చేసుకుని, పలు మార్గాల్లో సమన్వయంతో కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.నిందితులను గుర్తించి అరెస్టు చేసేందుకు పోలీసు అధికారులు నిరంతర నిఘా, దర్యాప్తు నిర్వహించారు.సిద్దిపేట జిల్లా చేర్యాల పోలీస్ స్టేషన్ పరిధిలో బస్సులు, ఆటోలలో ప్రయాణించే మహిళలను లక్ష్యంగా చేసుకుని బంగారు ఆభరణాలు మరియు నగదు దొంగతనాలకు పాల్పడుతున్న ఐదుగురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి బంగారు ఆభరణాలు మరియు ఇతర సాక్ష్యాలను స్వాధీనం చేసుకున్నారు.నిందితుల వివరాలు:
ఆవుల నాగమణి,ఆవుల లక్ష్మి, కంకణాల మరియమ్మ,యాతం కోటేశ్వర్ రావు,గంజనబోయిన దినేష్,ఈ నిందితులు ఐదుగురు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం,గుంటూరు జిల్లా వాసులు.పైన పేర్కొన్న నిందితులు సులభంగా డబ్బు సంపాదించాలని ఒక ముఠాగా ఏర్పడి,బస్సులు మరియు ఆటోలలో ప్రయాణించే మహిళలను లక్ష్యంగా చేసుకుని వారి వద్ద ఉన్న బంగారు ఆభరణాలు మరియు నగదును దొంగతనం చేస్తున్నారు.పై ముగ్గురు మహిళలు ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు అక్కాచెల్లెళ్లు మరియు వారి తల్లి.దొంగతనాల అనంతరం పరారయ్యేందుకు వారు కిరాయికి ఇన్నోవా కారును తీసుకుని ఉపయోగించేవారు. సుమారు పది రోజుల క్రితం గుంటూరులో ఒక ఆటోలో ప్రయాణిస్తున్న వృద్ధ మహిళ చేతిలో ఉన్న బ్యాగును గమనించి,అందులో విలువైన వస్తువులు ఉన్నాయని భావించి, ఆమెను ఏమార్చి బ్యాగులో నుండి ఒక బంగారు నెక్లెస్‌ను దొంగతనం చేశారు.తర్వాత నిందితులు సత్తెనపల్లి ప్రాంతంలో ఏపీ27టియు6689 నంబరు గల ఇన్నోవా కారును అద్దెకు తీసుకుని, యాదగిరిగుట్టకు వెళ్లి అక్కడ దర్శనం చేసుకున్న అనంతరం బస్టాండ్లు,ఆటోస్టాండ్ల వద్ద బ్యాగులతో ప్రయాణించే మహిళలను గమనిస్తూ దొంగతనాలకు పాల్పడే పథకం రూపొందించారు.గత నెల ముప్పై వ తేదీన యాదగిరిగుట్ట నుండి వచ్చిన ఈ ముఠా బచ్చన్నపేట బస్టాండ్ వద్ద ఒక కుటుంబం వద్ద ఉన్న నల్లటి బ్యాగును గమనించారు.ఆ కుటుంబం సిద్దిపేటకు వెళ్తున్న బస్సులో ఎక్కగా,నాగమణి మరియు లక్ష్మి కూడా అదే బస్సులో ఎక్కారు.బస్సులో రద్దీని ఆసరాగా చేసుకుని నాగమణి అస్వస్థతగా నటిస్తూ బాధితురాలి దగ్గర కూర్చొని,బ్యాగ్ జిప్‌ను మెల్లగా తెరిచి అందులో ఉన్న బంగారు కాసులపేరును అపహరించింది.అనంతరం చేర్యాలలో దిగిన వీరు ముందుగా సమాచారం ఇచ్చిన ఇన్నోవా కారులో ఎక్కి అక్కడి నుండి పరారయ్యారు.ఈ రోజు మళ్లీ అదే ఇన్నోవా కారులో చేర్యాల వైపు వస్తుండగా,చుంచనకోట ఎక్స్ రోడ్ వద్ద అనుమానాస్పదంగా కనిపించడంతో పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని విచారించగా మొత్తం నేర వివరాలు వెలుగులోకి వచ్చాయి.స్వాధీనం చేసిన వస్తువుల వివరాలు,బంగారు నాన్ గొలుసు,సుమారు రెండు తులాలు,బంగారు కాసులపేరు,సుమారు ఏడున్నర తులాలు.ఈ సందర్భంగా సిద్దిపేట పోలీస్ కమిషనర్ రశ్మీ పెరుమాళ్.ఐపీఎస్,మాట్లాడుతూ,ప్రస్తుతం బంగారం ధరలు విపరీతంగా పెరుగుతున్న నేపథ్యంలో బంగారం మరియు వెండి దొంగతనాలు పెరిగే అవకాశముందని తెలిపారు.మహిళలు, ముఖ్యంగా వృద్ధులు ఒంటరిగా ప్రయాణించే సమయంలో అత్యంత జాగ్రత్తగా ఉండాలని సూచించారు.సురక్ష నేత్ర లో భాగంగ ఏర్పరిచిన సీసీ కెమెరాల ద్వారా సులభంగా నేరస్తులను పట్టుకువడం జరిగింది, గ్రామస్తులు స్వచ్ఛందంగా గ్రామ ప్రవేశ మరియు నిష్క్రమణ మార్గాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు,అనుమానిత వ్యక్తులతో మాట్లాడకూడదు, మాటలతో నమ్మించే ప్రయత్నం చేసే అపరిచితుల పట్ల అప్రమత్తంగా ఉండాలి అలా ఎవరైనా కనిపిస్తే వెంటనే డెయిల్ 100 కి కాల్ చేయాలని హెచ్చరించారు. నిందితులను త్వరితగతిన అరెస్ట్ చేయడంలో ప్రతిభ కనబరిచిన చేర్యాల సర్కిల్ ఇన్స్పెక్టర్ బి. రమేష్,చేర్యాల సబ్ ఇన్స్పెక్టర్,జి.అపూర్వ, కానిస్టేబుళ్లు రవి, అశోక్,హెచ్.జి.శ్రీనివాస్,మంజుల,కవితలను పోలీస్ కమిషనర్ రశ్మీ పెరుమాళ్ అభినందించారు

## అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి
## మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళా చక్రపాణి



మనప్రజాప్రతినిధి /రాజన్న సిరిసిల్ల మే, 08 :రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని చంద్రంపేటలో అకాల వర్షానికి తడిసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీమతి జిందం కళా చక్రపాణి గారు స్థానిక కౌన్సిలర్లతో కలిసి శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె కేంద్రాల వద్ద ధాన్యం పరిస్థితిని సమీక్షించి, రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ, నిన్న కురిసిన అకాల వర్షం వల్ల అన్నదాతలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశానికి వెన్నెముక అయిన రైతు, కష్టపడి పండించిన ధాన్యం తడిసిపోవడంతో కన్నీరు పెడుతున్నారని అన్నారు. “మే నెలలో అకాల వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిసినా, ప్రభుత్వం ముందుగానే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి ఉంటే ఈ నష్టం తప్పేది“ అని ఆమె విమర్శించారు. రైతులు పండించిన చివరి గింజ వరకు, తడిసిన ధాన్యంతో సహా మద్దతు ధరకే కొనుగోలు చేయాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రైతులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై ఆమె తీవ్రంగా స్పందించారు కొనుగోలు కేంద్రాల్లో 42.600 కిలోల తూకం వేస్తున్నప్పటికీ, రైస్ మిల్లుల వద్దకు వెళ్లేసరికి లారీ లోడ్‌కు 6 నుండి 8 క్వింటాళ్ల వరకు కోత విధిస్తున్నారని, దీనివల్ల రైతులు ఆర్థికంగా కుంగిపోతున్నారని పేర్కొన్నారు.మిల్లుల వద్ద హమాలీల కొరత కారణంగా లారీలు రోజుల తరబడి వేచి ఉండాల్సి వస్తోందని, దీనివల్ల ధాన్యం రవాణాకు లారీల కొరత ఏర్పడుతోందని అన్నారు.లారీల కోసమే వేచి చూడకుండా, రైతులకు దగ్గరలో ఉన్న మిల్లులకు వారి సొంత ట్రాక్టర్ల ద్వారా ధాన్యం తరలించుకునేలా అధికారులు అనుమతులు ఇవ్వాలని కోరారు.సౌకర్యాల కల్పనపై సూచనలుకేంద్రాల నిర్వహణ చూస్తున్న మెప్మా సిబ్బందికి ఆమె పలు సూచనలు చేశారు. తక్షణమే మరిన్ని తార్పాలిన్లను తెప్పించి రైతులకు అందించాలని, ఎండ తీవ్రత దృష్ట్యా మంచినీటి వసతి, చలవ పందిళ్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.చివరగా, రైతులతో మాట్లాడుతూ.. “ఎవరూ అధైర్యపడవద్దు, మీ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాను“ అని భరోసా ఇచ్చారు. అకాల వర్షాల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని ఆమె సూచించారు

## మర్పల్లి వారి వివాహ వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు



సదాశివపేట మండల రిపోర్టర్ మే (మన ప్రజాప్రతినిధి):కొండాపూర్ మండలం మాందాపూర్ గ్రామానికి చెందిన మర్పల్లి అలివేలు కిష్టారెడ్డిల కుమారుడు సాయి రెడ్డి వాణిల వివాహ వేడుకలు అంగరంగ వైభవంగా జెపి ఎల్ ఆర్ గార్డెన్ నందు నిర్వహించారు. ఇట్టి వివాహ వేడుకలకు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు ముఖ్య అతిథులుగా పాల్గొని, ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించి వారి దాంపత్య జీవితం ఆనందంగా సాగాలని ఆకాంక్షించారు.వివాహ కార్యక్రమానికి హాజరైన అతిథులతో పులిమామిడి రాజు ఆప్యాయంగా పలకరించారు. కుటుంబ సభ్యులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు కుటుంబ సభ్యులు, మిత్రులు పవన్, అభిలాష్, వినయ్, అరుణ్ సాయి మరియు పి. ఎం ఆర్ యువసేన నాయకులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ కౌన్సిల్ బడ్జెట్ సమావేశంలో తీర్మానం



సదాశివపేట మండల రిపోర్టర్ మే మన ప్రజాప్రతినిధి):సదాశివపేట పట్టణంలో 16వ వార్డు గొల్ల కేరి లో వేసవికాలంలో వార్డ్ ప్రజలకు నీటి ఇబ్బందులు కలగకుండా ముందు జాగ్రత్తతో మున్సిపాలిటీ కౌన్సిల్ బడ్జెట్ సమావేశంలో తీర్మానంమేరకు 16 వార్డ్ లో కౌన్సిలర్ శ్రీమతి శ్రీ కొత్తగొల్ల లావణ్య చంద్రశేఖర్ గారు రెండు బోరింగ్ లను వేయించడం జరిగింది. వార్డు కు సంబంధించిన ఏ సమస్య ఉన్న టీజీఐఐసీ చైర్మన్ గౌరవనీయులు శ్రీమతి శ్రీ తూర్పు నిర్మల జగ్గారెడ్డి మరియు టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ జగ్గారెడ్డి సహకారంతో అలాగే మున్సిపల్ చైర్మన్ మరియు వైస్ చైర్మన్ సహకారంతో సమస్యను పరిష్కరించుకుందాం. ఈ యొక్క కార్యక్రమంలో స్థానిక నాయకులు వార్డు ప్రజలు పాల్గొనడం జరిగింది

## సూర్యాపేట జిల్లా నుండే చాకలి ఐలమ్మ విగ్రహాల ప్రతిష్టాపన ఉద్యమానికి శ్రీకారం
## వీరనారి ఆశయ సాధనకు రజక సమాజం ఐక్యంగా ముందుకు రావాలి ముప్పు బిక్షపతి



సూర్యాపేట: (మన ప్రజా ప్రతినిధి దినపత్రిక ) తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లే లక్ష్యంతో చాకలి ఐలమ్మ విగ్రహ ప్రతిష్టాపన ఉద్యమానికి సూర్యాపేట నుంచి శ్రీకారం చుట్టినట్లు బీసీ రత్న అవార్డు గ్రహీత, ముప్పు బిక్షపతి తెలిపారు.గురువారం నిర్వహించిన రజక సంక్షేమ సంఘం సమావేశంలో ఆయన మాట్లాడుతూ, దొరల పెత్తందార్ల అన్యాయాలకు ఎదిరించి అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన చాకలి ఐలమ్మ చరిత్రను నేటి తరానికి తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. ఆమె పోరాట స్ఫూర్తిని గ్రామ గ్రామానా చాటిచెప్పేందుకు రాష్ట్ర వ్యాప్తంగా చాకలి ఐలమ్మ విగ్రహాల ప్రతిష్టాపన కార్యక్రమాలు చేపడుతున్నామని వెల్లడించారు.ఈ ఉద్యమానికి సూర్యాపేట కేంద్రంగా శ్రీకారం చుట్టడం గర్వకారణమని పేర్కొంటూ, రజక సమాజం ఐక్యంగా ముందుకు వచ్చి చాకలి ఐలమ్మ ఆశయ సాధన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమాజంలో అణగారిన వర్గాలకు ఆత్మగౌరవం తీసుకొచ్చిన మహనీయురాలు చాకలి ఐలమ్మ అని కొనియాడారు.రజకులు ఇప్పటికీ సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన పరిస్థితుల్లోనే ఉన్నారని ఆవేదన వ్యక్తం చేసిన ముప్పు బిక్షపతి, రజకులను ఎస్సీ జాబితాలో చేర్చి ప్రత్యేక సంక్షేమ పథకాలు అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్య, ఉపాధి, రాజకీయ రంగాల్లో రజకులకు తగిన ప్రాధాన్యత కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.రజక మహిళలపై జరుగుతున్న అన్యాయాలను అరికట్టేందుకు ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. మహిళల భద్రత, యువత ఉపాధి, ఆర్థిక సాధికారత కోసం సంఘం నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని తెలిపారు.ఈ సమావేశంలో రజక సంక్షేమ సంఘం నాయకులు, మహిళా ప్రతినిధులు, యువజన కార్యకర్తలు, పలువురు సామాజికవేత్తలు పాల్గొన్నారు.

## ప్రజల్లో ఎలక్షన్లు హామీలు ఇచ్చిన హామీ ప్రకారం
### తూర్పు జయప్రకాష్ రెడ్డి నిర్మల జయ ప్రకాష్ రెడ్డి గార్ల ఆధ్వర్యంలో మాట ఇవ్వడం జరిగింది



సదాశివపేట మండల రిపోర్టర్ మే (మన ప్రజాప్రతినిధి): పిస్ఎంల్ కాలనీకి వార్డ్ నెంబర్ 9 బస్సు సౌకర్యం లేదని మరి ఎలక్షన్ల ముందు ప్రజలు తెలపడం జరిగింది ప్రజల్లో ఎలక్షన్లు హామీలు ఇచ్చిన హామీ ప్రకారం తూర్పు జయప్రకాష్ రెడ్డి నిర్మల జయ ప్రకాష్ రెడ్డి గార్ల ఆధ్వర్యంలో మాట ఇవ్వడం జరిగింది ఆ మాట నెరవేర్చే భాగంగా మరి జహీరాబాద్ డిపో మేనేజర్ కి ఉత్తరాలు జారీ చేయడం జరిగింది కావున ఈరోజు పిఎస్ఎంఎల్ కాలనీకి జహీరాబాద్ డిపో టి స్వామి గారు రావడం జరిగింది, వచ్చి బస్సు ఎక్కడ నిలిచే స్థలాన్ని పరిశీలించి రేపటి నుండి బస్సులు ఆపే విధంగా ఆర్డర్స్ జారీ చేస్తానని చెప్పడం జరిగింది ఈ విషయమై మేం సంతోషిస్తూ ధన్యవాదాలు తెలుపడం జరుగుతున్నది

## వేంకటేశ్వర స్వామివారి చతుర్థ వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహించబడ్డాయి



సదాశివపేట మండల రిపోర్టర్ మే //మన ప్రజాప్రతినిధి):సదాశివపేట మండలం వేంటాపురం గ్రామంలో శ్రీ పద్మావతి గోదా సమేత అద్భుత వేంకటేశ్వర స్వామివారి చతుర్థ వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ బ్రహ్మోత్సవాలకు సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ తనయుడు చింత సాయినాథ్ హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం భక్తులతో కలిసి బ్రహ్మోత్సవ కార్యక్రమాలలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

